DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, అక్టోబర్ 14, 2025



## హాస్టల్ కార్మికుల ఆకలి కేకలు

- గిరిజన కార్మికుల నోటికాడి బువ్వ గుంజుకుంటున్న కాంగ్రెస్ సర్కార్!
- భద్రాచలం ఐటీడీఏ ముందు 72 గంటల మహాధర్నా, వంటవార్పుతో నిరసన
- పాత జీతాలు, టైమ్ స్కేల్, ఉద్యోగ భద్రత కోసం కార్మికుల పోరుబాట

5 లో

## తాలిపేరు.. పెరుగుతున్న వరద నీరు

- ప్రాజెక్టులోకి కొనసాగుతున్న వరద
- జల కళ సంతరించుకున్న జలాశయం

7 లో







# నిలిచిన లారీలు గెలిచిన పార్టీలు

### మద్దతుగా నిలిచిన డిడి9 వార్త కథనాలు

- వారం రోజులు పాటు బుకింగ్ నిలిపివేసిన టీఎస్ఎండిసి
- శాశ్వతంగా నిలిపితే తప్ప ఆగని ఆగ్రహజ్వాలలు
- కంటితుడుపు చర్యగా అభివర్ణించిన అఖిల పక్షం
- "వారం రోజుల తర్వాత లారీలు స్టార్ట్ చేస్తే బ్రేక్ డౌనే అంటూ అల్టిమేటమ్"
- వెంకటాపురం మీదుగా తరలించేందుకు సన్నాహాలు
- నిలిపివేసేందుకు సిద్ధమవుతున్న ఆ ప్రాంత వాసులు.

9 లో

గత కొంత కాలంగా భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాలో ఇసుక లారీల చేస్తున్న బీభత్సానికి అట్టుడికి పోయిన ఆ ప్రాంతవాసులు ఎదురు తిరిగారు రోడ్ల పై బైఠాయించారు. అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నాలు చేశారు. దీంతో ఇసుక లారీలు నిలిపివేస్తున్నట్లు గా టిఎస్ఎండిసి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు అంత బాగున్నప్పటికీ కొసమెరుపుగా ఇది వారం రోజుల పాటే అని చెప్పడంతో ఆ ప్రాంత వాసుల్లో ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకున్నాయి దీంతో ఇసుక లారీలు మరల స్టార్ట్ చేస్తే బ్రేక్ డౌనే అంటూ అల్టిమేటం జారీ చేశారు ఒకవేళ ఇసుక లారీలు పునః ప్రారంభిస్తే సీన్ రిపీట్ అవుద్దని హెచ్చరించారు దీంతో ఏం చెయ్యాలో పాలుపోని టిఎస్ఎండిసి వెంకటాపురం మీదుగా ఏటూరునగరం రూట్ లో మరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు ఈ విషయం బయటకు పొక్కడంతో ఆ ప్రాంత వాసులు ఇసుక లారీలను నిలిపివేసేందుకు ఎంతటి యుద్ధానికైనా సిద్ధం అంటున్నారు .

- భద్రాచలం, డిడి9 వార్త

## ఐటీడీఏ ద్వారా సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశం
- పోడు భూములు, విద్యుత్, వైద్యం, విద్యపై అధికంగా అర్జీలు

## అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ

## మహిళ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

- మానసిక వేధింపులు, ఆర్థిక లావాదేవీల కారణంగానే ఘటన

వివరాలు లోపలి పేజీల్లో...

# మేడారం.. మాస్టర్ ప్లాన్



### రూ.251 కోట్లతో సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధి

- 90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం
- శాశ్వత అభివృద్ధితో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మేడారం ఖ్యాతి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందాలి
- ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్య
- గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా గద్దె విస్తరణ పనులు చేపట్టాలి
- మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ నాయకులు

2 లో





అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివా స్ రెడ్డికి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

- తాడ్వాయి ( డిడి9 వార్త)

# మేడారం.. మాస్టర్ ప్లాన్..



## రూ.251 కోట్లతో సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధి

- 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేయాలి
- 90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం
- శాశ్వత అభివృద్ధితో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మేడారం ఖ్యాతి ప్రపంచ నలుమూలల వ్యాప్తి చెందాలి
- ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్య
- ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- ఆలయాభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి
- గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా గద్దె విస్తరణ పనులు చేపట్టాలి
- మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ నాయకులు





**తాడ్వాయి (అక్టోబర్ 13 డిడి9 వార్త)** అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకు న్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెం ట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లా డుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.

### మేడారం సమ్మక్క –సారలమ్మ జాతరను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది..





అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు . 2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆరెమ్ పచ్చు పటేల్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం లో ఒక్కరు మృతి , ఒక్కరికి తీవ్ర గాయాలు

**తాడ్వాయి (అక్టోబర్ 13 డీడీ9 వార్త) : -**

ములుగు జిల్లా , తాడ్వాయి మండలం , కోడిశాల ఒడ్డుగూడెం మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి మరొకరికి తీవ్ర గాయాలయి సంఘటన మండలం లో చోటుచేసుకుంది. కోడిషాల నుంచి ఒడ్డుగూడెం ద్విచక్ర వాహనం పై వెళ్ళుతుండగా మిషన్ భగీరథ పిల్లర్ కు డీకొని ఊక సారయ్య మృతి చెందారు. ఇంకోవ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.



## గిరిజన నిరుద్యోగులకు శుభవార్త

- **అక్టోబర్ 15న మణుగూరు ఐటీఐలో మెగా జాబ్‌మేళా**
- **గిరిజన మహిళలకు అధిక ప్రాధాన్యత**

**భద్రాచలం అక్టోబర్ 13 ( డిడి9 వార్త)**

నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.

మెదక్ ఇంటిగ్రేటెడ్ కన్జ్యూమర్ గూడ్స్ తయారీ మరియు లాజిస్టిక్ (ఐసీఎంఎల్), గండుపల్లి, మెదక్ వారి సౌజన్యంతో మణుగూరు ఐటిఐ సారధ్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ నెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఐటిఐ ఆవరణలో ఈ మెగా జాబ్ మేళా జరగనుంది. ఇంటర్ ఒకేషనల్ మరియు ఐటిఐ పూర్తి చేసిన, 18 నుంచి 29 సంవత్సరాల వయసు గల వారు ఈ మేళాకు అర్హులు. ముఖ్యంగా మిషన్ ఆపరేటర్ పోస్టులకు మొత్తం 40 మందికి అవకాశం కల్పించనున్నట్లు, ఇందులో గిరిజన మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రాజెక్టు అధికారి రాహుల్ స్పష్టం చేశారు.

కావున, ఆసక్తి మరియు అర్హత కలిగిన గిరిజన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈనెల 15న మణుగూరు ఐటిఐలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని ఆయన కోరారు. ఎంపికైన అభ్యర్థులు ఐసీఎంఎల్, మెదక్ జిల్లాలో పనిచేయవలసి ఉంటుందని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్రములో మరో ప్రాంతీయ పార్టీ

# మనుగడ కేవలం కల్వకుంట్ల కవితకే సాధ్యం

- **డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్**
- **(జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)**

**హైదరాబాద్,అక్టోబర్ 12,(డిడి9!వార్త):**



తెలంగాణరాష్ట్రములోమరోప్రాంతీయ పార్టీ మనుగడ కేవలం కల్వకుంట్ల కవితకే సాధ్యం అని జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కవిత ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్రంలో 2014లో నిజామాబాద్ ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించారు. పార్లమెంట్‌లో తెలంగాణ హక్కుల కోసం గళం విప్పిన కవిత, నిజామాబాద్ పసుపు బోర్డు సాధన కోసం కేంద్రాన్ని నిలదీశారు. యువత కోసం స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించారు. సాధారణ ప్రజల సమస్యలను విని, సహాయం చేయడంలో *“అన్నపూర్ణ”*గా పేరు తెచ్చుకున్నారు.

తీహార్ జైలులో నిర్దోషిగా గడిపిన కాలంలో కూడా కవిత మొక్కవోణీ ధైర్యంతో నిలిచారు. తనపై జరిగిన అన్యాయానికి భయపడకుండా, మహిళా నాయకురాలిగా రాజకీయ మైదానంలో మళ్లీ నిలబడ్డారు. వజ్ర సంకల్పం, మొండి ధైర్యం, పట్టు సడలించని తెగువ ఇవే కవిత బలం.

బి ఆర్ ఎస్ పార్టీ లో అంతర్గత కుట్రల కారణంగా కవితను అన్యాయంగా బయటకు పంపించినా, ప్రజల్లో ఆమె పట్ల ఉన్న ఆదరణ, అభిమానాన్ని చెదరగొట్టలేకపోయారు. మహిళా నాయకురాలిపై జరిగిన వివక్షత తెలంగాణ సమాజం ముందు స్పష్టమైంది.

ఇప్పుడు కవిత రాజకీయ పర్యటనలు చేస్తూ అన్ని వర్గాల అభిప్రాయాలు సేకరిస్తున్నారు. త్వరలోనే సామాజిక న్యాయం, యువతకు అవకాశాలు, ప్రజాపాలన ప్రధాన ద్యేయాలుగా ఒక కొత్త ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నారని సంకేతాలు ఇస్తున్నారు.

ఇదే జరిగితే తెలంగాణ రాజకీయ దిశ మరోసారి మారుతుంది. ఎందుకంటే ప్రజా మద్దతు, మహిళా శక్తి, యువతా నిబద్ధత కలిగిన నాయకురాలు కవిత గారే తెలంగాణలో రెండవ ప్రాంతీయ పార్టీని నిలబెట్టగలిగే శక్తి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు

## మహిళ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

- **మానసిక వేధింపులు, ఆర్థిక లావాదేవీల కారణంగానే ఘటన**

**అశ్వాపురం అక్టోబర్ 13 (డిడి9 వార్త)**

భద్రాచలం ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు .ఆర్థిక లావాదేవీలు, మానసిక వేధింపుల కారణంగానే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

పోలీసులు అందించిన వివరాల ప్రకారం, మల్లెలమడుగు గ్రామానికి చెందిన దూదిమెట్ల సరిత (35) అనే మహిళ భర్తతో గొడవపడి కొన్ని సంవత్సరాలుగా భద్రాచలంలోని ఓ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ నివసిస్తున్నారు. ఈ క్రమంలో, భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటుగా అటెండర్‌గా పనిచేసే పోతురాజు గురుమూర్తి (35) అనే వ్యక్తితో సరితకు పరిచయం ఏర్పడింది.

గురుమూర్తి సరిత దగ్గర డబ్బులు తీసుకోవడమే కాకుండా, ఆమెను మానసికంగా ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం. ఈ వేధింపులు తాళలేక దూదిమెట్ల సరిత, అక్టోబర్ 11 శనివారం రోజున మల్లెలమడుగులోని తన ఇంటి వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలోకి వెళ్లిన సరితను హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే ఆమె అక్టోబర్ 13 సోమవారం ఉదయం మహిళా మరణించింది.

ఈ విషయంపై మృతురాలి సోదరుడు ఉడతల లింగమల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. లింగమల్లు ఫిర్యాదు మేరకు పోతురాజు గురుమూర్తిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు, గురుమూర్తి పాత్రపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు





## జగదీష్ కాలనీ కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

- **ఐటీడీఏ పీవోకు వినతి పత్రం**

**భద్రాచలం, అక్టోబరు 13 (డిడి9 వార్త)**

భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని జగదీష్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కాలనీవాసులు సోమవారం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కి వినతిపత్రం అందించారు. వినతిపై స్పందించిన పీవో, స్వయంగా కల్వర్టును పరిశీలించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదన్నారు. ఆ మార్గంలో నడిచే పిల్లలు, పెద్దలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కల్వర్టుపై స్లాబ్ వేయకపోవడంతో స్కూల్ పిల్లలు చెక్కలు వేసుకుని దాటవలసిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు వచ్చిన సందర్భంలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ అధికారులకు అనేకమార్లు విన్నవించినా స్పందించడం లేదని పేర్కొన్నారు. తక్షణమే కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అంబోజి రత్నం, సోయం జోగారావు, బేతం దిలీప్ కుమార్, ఎస్ డి ఫిరోజ్, రాజు నాయుడు, సురేష్, సంతోష్, శ్రీనివాస్ అనంత రాములు, అన్నపూర్ణ, నాగ ప్రియ, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఐటీడీఏ ద్వారా సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

- **ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశం**
- **పోడు భూములు, విద్యుత్, వైద్యం, విద్యపై అధికంగా అర్జీలు**

**భద్రాచలం అక్టోబర్ 13 ( డిడి9 వార్త )**

సోమవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఐటీడీఏ గిరిజన దర్బార్‌కి ఎంతో నమ్మకంతో వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్జీలు పెట్టుకునే గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యూనిట్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈరోజు వచ్చిన అర్జీలలో



ప్రధానంగా పోడు భూముల పట్టాల ఆన్‌లైన్ చేయించుట, పట్టాలలో పేర్ల మార్పు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, చేపల సొసైటీ ఏర్పాటు, స్వయం ఉపాధి శిక్షణలు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడం, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుటకు ఆర్థిక సహాయం, సవర జలవిద్యుత్ పథకం ద్వారా బోరు బావులకు కరెంటు సౌకర్యం, పై చదువులకు ఆర్థిక సహాయం అందించడం వంటి అంశాలపై గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని ప్రాజెక్టు అధికారి తెలిపారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరిచి, అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఏడిఎంహెచ్ ఓ సైదులు, ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ, సిబ్బంది జోగారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## చర్ల నుండి భద్రాచలం వరకు ధ్వంసమైన రోడ్లను
# మరమ్మత్తులు చేయించాలి

- **సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన టీడీపీ నేతలు**

**భద్రాచలం, అక్టోబర్ 13 (డిడి9 వార్త )**



భద్రాచలంలో నుండి చర్ల వైపు వెళ్లే ప్రధాన రహదారి అధిక లోడుతో ఇసుక లారీలు తిరగడం వలన రహదారులు గోతులు ఏర్పడి దయనీయ స్థితికి చేరాయని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు భద్రాచలం సబ్ కలెక్టర్ శ్రీ మృనాల్ శ్రేష్ట గారికి భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటు అధ్యక్ష సభ్యుడు కొడాలి శ్రీనివాసన్, సొసైటీ అధ్యక్షులు కుంచాల రాజారాం, టౌన్ అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు తదితరులు మాట్లాడుతూ — భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల వెళ్లే మార్గాల్లో అధిక బరువు ఇసుక లారీలు తిరగటం వలన రోడ్లు దెబ్బతిని గుంటలు ఏర్పడ్డాయని, ప్రజలు, రోగులు రోజూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబులెన్స్ వాహనాలకు కూడా లారీలు దారి ఇవ్వకపోవడంతో అత్యవసర సేవలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు.ఇలాంటి వాహనదారులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రహదారులను తక్షణం మరమ్మత్తు చేయాలని వారు సబ్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్ల వెంకటరావు కూడా ఈ సమస్యను గమనించి, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పత్రిక ప్రకటనలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమండ్రి అచ్యుతరావు, చినిగిరి చిట్టిబాబు, కొడాలి చంటి, గున్నం రమేష్, కానమిల్లి రాఘవ, కొండవీటి చిరంజీవి, న్యాయవాదులు ఉజ్జగిరి రవితేజ, వలవల సురేష్‌బాబు, కొత్తపల్లి రాంబాబు, కారం రమేష్, సోయం కామేష్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల రికార్డులు భద్రంగా ఉంచాలి

- **ఐటీడీఏ పీఓ బి. రాహుల్**
- **సేవా పుస్తకాల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు - సిబ్బందికి హెచ్చరిక**

**భద్రాచలం, అక్టోబర్ 13 (డిడి9 వార్త):**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేసే సిబ్బంది యొక్క పూర్తిస్థాయి రికార్డులను సక్రమంగా నిర్వహించి, చాలా జాగ్రత్తగా భద్రపరిచే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయమును ఆయన ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ సెక్షన్ లోని పూర్తిస్థాయి రికార్డులను, ఉద్యోగుల సేవా పుస్తకాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. సేవా పుస్తకముల నిర్వహణ తీరును డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ మరియు ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హెచ్‌ఎంలు, వార్డెన్‌లు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి సంబంధించిన సర్వీస్ బుక్కులను పూర్తిగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. సర్వీస్ బుక్కుల నిర్వహణలో సిబ్బంది ఎవరైనా క్రమశిక్షణారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందిని హెచ్చరించారు. సర్వీస్ బుక్కులు నిర్వహణ విషయంలో ఆయా సెక్షన్లకు సంబంధించిన సిబ్బంది చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, సిబ్బంది రమణమూర్తి, రామకృష్ణారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ.లో వాక్ ఇన్ అడ్మిషన్లు

- **13 నుంచి 17 వరకు దరఖాస్తులు**
- **మిగిలిన సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం - ప్రిన్సిపాల్ ధర్మాచారి**

**బూర్గంపాడు, అక్టోబర్ 13, (డిడి9 వార్త )**

భద్రాచలంలోని ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. (RITI) & ఏ.టి.సి. (ATC), కృష్ణసాగర్ నందు 2025 సెప్టెంబర్ సెషన్ కొరకు మిగిలిన సీట్లలో వాక్ ఇన్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్.ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ధర్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ (NCVT) ప్యాటర్న్ క్రింద వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ఐ.టి.ఐ. & ఏ.టి.సి. ట్రేడ్స్‌లలో శిక్షణ పొందటానికి, మొదటి, రెండవ, మూడవ మరియు నాలుగవ దఫా కౌన్సిలింగ్‌ల అనంతరం మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈ వాక్ ఇన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు.

దరఖాస్తుల స్వీకరణ: ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడుతాయి. ఆన్‌లైన్ దరఖాస్తు: ఆసక్తిగల విద్యార్థులు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో తమ నిజ ధృవపత్రాల ఆధారాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

**వాక్ ఇన్ కౌన్సిలింగ్**

వాక్ ఇన్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ. & ఏ.టి.సి., భద్రాచలం, కృష్ణసాగర్ నందు నిర్వహించబడుతుంది. సీట్ల కేటాయింపు: ప్రతి రోజు హాజరైన అభ్యర్థులకు మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్లు కేటాయించబడతాయని ఆయన స్పష్టం చేశారు.

**అవసరమైన పత్రాలు**

సీట్లు పొందాలనుకునేవారు నిర్ణీత సమయంలో ఐ.టి.ఐ. రిజిస్ట్రేషన్ ఫారం, ఒరిజినల్ సర్టిఫికెట్స్ (ఎస్.ఎస్.సి. లాంగ్ మెమో, కుల ధృవీకరణ పత్రం, 1 నుండి 10వ తరగతి వరకు బోనఫైడ్ సర్టిఫికెట్స్, టి.సి. మరియు ఇతర సంబంధిత పత్రాలు) తో ప్రభుత్వ ఐ.టి.ఐ. & ఏ.టి.సి., భద్రాచలం, కృష్ణసాగర్ నందు హాజరు కావాల్సి ఉంటుంది.

**దరఖాస్తు విధానం**

వాక్ ఇన్ అడ్మిషన్ 2025 కొరకు ఆసక్తి గల అభ్యర్థులు ఇంతకుముందు అప్లై చేసుకోని పక్షంలో కొత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. అయితే, ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోనవసరం లేదని ప్రిన్సిపాల్ ధర్మాచారి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

- -కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 13 (డిడి9 న్యూస్)**



జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి మరియు సంhక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది యొక్క బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టంచేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానాలు ఆధునిక దేవాలయాలు

- కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 13 (డి డి 9 వార్త )**

కుల వర్గ వర్ణ మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాలుపంచుకునే వేదిక క్రీడా మైదానాలని అందుకే అవి ఆధునిక దేవాలయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు

సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీ శాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడల యొక్క స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ స్మాష్‌లు, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు.

ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు కూడా ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అ భి నం దిం చా రు . క్రీడలు ఆడటం వల్ల

మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.



కా ర్య క్ర మం లో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది. ప్రారంభ మ్యాచ్ తొలుత

ములుగు, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, ఐదు జిల్లాల డీఎఫ్ఓలు, అటవీ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హాస్టల్ కార్మికుల ఆకలి కేకలు

- **గిరిజన కార్మికుల నోటికాడి బువ్వ గుంజుకుంటున్న కాంగ్రెస్ సర్కార్!**
- **భద్రాచలం ఐటీడీఏ ముందు 72 గంటల మహాధర్నా, వంటవార్పుతో నిరసన**
- **పాత జీతాలు, టైమ్ స్కేల్, ఉద్యోగ భద్రత కోసం కార్మికుల పోరుబాట**

**భద్రాచలం, అక్టోబర్ 13 (డీడీ9 వార్త)**





ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులకు గిరిజన విద్యార్థులకు వండిపెట్టే హాస్టల్ కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదని, గిరిజన కార్మికుల నోటికాడి బువ్వను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని డైలీ వేజ్ మరియు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు ప్రభుత్వంపై తీవ్రంగా . ధ్వజమెత్తారు. ఓట్లేసి గెలిపించిన పాపానికి జీతాలు తగ్గిస్తారా అని ఆయన ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ గిరిజన హాస్టల్ డైలీ వేజ్ కార్మికులు గత 32 రోజులుగా సమ్మె చేస్తుండగా, సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ముందు 72 గంటల మహాధర్నాను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైలీ వేజ్ వర్కర్లకు టైమ్ స్కేల్ ఇవ్వాలని, అప్పటివరకు కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15,600/ చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో పాటు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

**వర్షా న్నిసైతం లెక్కచేయకుండా వంటవార్పు:**

ఉదయం నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందల సంఖ్యలో కార్మికులు ఐటీడీఏ ఎదుట బైఠాయించారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు. స్థానిక గిరిజన ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రితో మాట్లాడి గిరిజన కార్మికులకు పాత జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 72 గంటల ధర్నా సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ, గిరిజన కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, చదువుకోవాల్సిన విద్యార్థులు పోయి దగ్గర మగ్గిపోతుంటే, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు క్లీనింగ్ పనులు చేస్తున్న ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక్కొక్క కార్మికుడు నెలకు 16000 వేల రూపాయల నష్టపోయాడని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులకు కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

**- ప్రజాసంఘాల మద్దతు**

గిరిజన కార్మికులు చేస్తున్న 72 గంటల మహాధర్నాకు వివిధ ప్రజాసంఘాల నుండి మద్దతు పెరుగుతోంది. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య సందర్శించి తమ పూర్తి మద్దతును తెలియజేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఒక నెల జీతం తగ్గిస్తే విధులకు హాజరవుతారా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, హాస్టళ్లు మూతపడేందుకు ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే, గిరిజన కార్మికుల అండగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం:**

**సీఐటీయు జిల్లా అధ్యక్షులు** బ్రహ్మాచారి

ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మాచారి అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ముఖ్యమంత్రితో చర్చించి సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 72 గంటల్లో ప్రభుత్వం స్పందించి హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బ్రహ్మాచారి హెచ్చరించారు.

ఈ మహాధర్నాలో డైలీ వేజ్ కార్మికుల జిల్లా కార్యదర్శి హీరాలాల్, నాగేశ్వరరావు, మంగమ్మ, మంగీలాల్, స్వామి, జలంధర్, తిరుపతమ్మ, ఈశ్వర్, రామ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం స్వామి, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం, సీపీఎం, డీవైఎఫ్ఐ నాయకులు సహా పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. జోరు వానలో సైతం ఐటీడీఏ ఆవరణలోనే వంటవార్పు నిర్వహించి, అక్కడే భోజనాలు చేసి 72 గంటల ధర్నాను కార్మికులు కొనసాగిస్తున్నారు.

# ఆపరేషన్ సక్సెస్ ఎనిమిది మంది మావోల అరెస్ట్

**చర్ల, అక్టోబర్ 13( డిడి 9 వార్త )**



చర్ల సరిహద్దు ప్రాంతమైన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా, బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఆర్జి, బాసగూడ పోలీస్ స్టేషన్ మరియు సిఆర్పిఎఫ్ 168 బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 3 లక్షల రివార్డుతో ఉన్న ముగ్గురు మావోయిస్టులతో సహా ఎనిమిది మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్టు చేయబడిన మావోయిస్టుల వద్ద నుండి మావోయిస్టు సంస్థకు చెందిన పేలుడు పదార్థాలు, ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఆర్జి , బాసగూడ పోలీస్ స్టేషన్ మరియు సిఆర్పిఎఫ్ 168 బెటాలియన్ సంయుక్త బృందం పుట్కెల్ నుండి పోలంపల్లికి వెళ్లే మార్గంలో పోలం పల్లి సమీపంలో ఎనిమిది మంది క్రియా శీల మావోయిస్టులను పేలుడు పదార్థాలు, నిషేధిత సంస్థకు చెందిన ప్రచార సామగ్రి తో పట్టుకున్నారు. విచారణలో అతను వారి పేర్లు చెప్పాడు.

1. కోసా సోడి (నేంద్ర ఆర్పిసి సిఎన్ఎం ప్రెసిడెంట్) తండ్రి బుధ్రా అలియాస్ జోగా వయస్సు 28 సంవత్సరాలు గొట్టుం పర నేంద్ర పోలీస్ స్టేషన్, బాసగూడ జిల్లా, బీజాపూర్ నివాసి, రివార్డ్ రూ. 2 లక్షలు

2. జై సింగ్ మాద్వి (కమలాపూర్ ఆర్పిసి సిఎన్ఎం సభ్యుడు), తండ్రి కోసా మాద్వి, వయస్సు 25, కమలాపూర్ జొన్న గూడపర, పోలీస్ స్టేషన్ బాసగూడ, జిల్లా బీజాపూర్ నివాసి, రివార్డ్ రూ.50,000

3. మడ్కం అండ (కమలాపూర్ ఆర్పిసి సిఎన్ఎం సభ్యుడు), తండ్రి లేటు మడ్కం బోటి, వయస్సు 27, కమలాపూర్ జొన్న గూడపర, పోలీస్ స్టేషన్ బాసగూడ, జిల్లా బీజాపూర్ నివాసి, రివార్డ్ రూ.50,000

4. సోడి హిద్మా (కమలాపూర్ ఆర్పిసి మిలీషియా సభ్యుడు), తండ్రి అండా అలియాస్ సోమదా, వయస్సు 22, కమ లాపూర్ జొన్నగూడపర, పోలీస్ స్టేషన్ బాసగూడ, జిల్లా బీజాపూర్ నివాసి.

5. ముచకి బుధ్రా అలియాస్ భధ్ర (కమ లాపూర్ ఆర్పిసి భూమ్కల్ మిలీషియా సభ్యుడు), తండ్రి సుక్క, వయస్సు 33, కమలాపూర్ జొన్నగూడపర, పోలీస్ స్టేషన్ బాసగూడ, జిల్లా బీజాపూర్ నివాసి.

6. మద్వి రాజు (కమలాపూర్ ఆర్టిసి మిలీషియా సభ్యుడు), తండ్రి లేటు హిద్మా, వయస్సు 24, కమలాపూర్ జొన్నగూడ పర పోలీస్ స్టేషన్ నివాసి బాసగూడ జిల్లా బీజాపూర్

7. మాద్వి హిద్మా (కమలాపూర్ సిఆర్పి మిలీషియా సభ్యుడు), తండ్రి మాద్వి కోసా, వయస్సు 24, కమలాపూర్ జొన్న గూడపర నివాసి, బసగుడ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా

8. దేవా మాద్వి, తండ్రి హద్మా మాద్వి (కమలాపూర్ ఆర్టీసీ ఎకనామిక్ బ్రాంచ్ సభ్యుడు), వయస్సు 28, కమలాపూర్ జొన్నగూడపర, బాసగూడ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా.

అరెస్టు చేసిన మావోయిస్టుల నుండి టిఫిన్ బాంబులు, డిటోనేటర్లు, సేఫ్టీ ఫ్యూజ్‌లు, కార్డెక్స్ వైర్, బ్యాటరీలు, విద్యుత్ వైర్లు, భూమి ని తవ్వడానికి ఉప యోగించే పనిముట్లు, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కూడిన కరపత్రాలు మరియు బ్యానర్‌లను స్వాధీనం చేసుకున్నారు. బాసగూడ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేసిన మావోయిస్టులపై చట్టపరమైన చర్యల తర్వాత, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌పై గౌరవ కోర్టు ముందు హాజరుపరిచారు.

# వర్షా ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ మణిధర్ విజ్ఞప్తి

**అశ్వాపురం , అక్టోబర్ 13 (డిడి 9 వార్త )**



రాత్రి నుంచి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ విజ్ఞప్తి చేశారు. వర్ష ప్రభావం దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

**ప్రధాన అంశాలు**

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వరద నీరు ఇళ్లలోకి వచ్చి ఇబ్బందులు ఎదురైతే వెంటనే అధికారులకు సమాచారం అందించాలి. విద్యుత్ జాగ్రత్తలు: విద్యుత్ స్తంభాలు లేదా భారీ వృక్షాల కింద నిలబడకూడదు. తడిగా ఉన్న ప్రదేశాల్లో విద్యుత్ పరికరాలను తాకరాదు.

**ప్రయాణాలపై ఆంక్షలు**

వర్షం ఎక్కువగా కురుస్తున్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు.

**- అత్యవసర సహాయం**

ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులకు గురైతే, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తహసిల్దార్ కోరారు. వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలు సహకరించాలని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయం అందిస్తామని తహసిల్దార్ మణిధర్ ప్రజలకు తెలిపారు.

# దశ దిన కర్మకు హాజరై న తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తాడ్వాయి (అక్టోబర్ 13 డిడి9 వార్త ) :-**

తాడ్వాయి మండలం , ఊరట్టం గ్రామ పంచాయితి పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన వాణిజ్య వ్యాపారవేత్త రైస్ మిల్ ఓనర్ కడారి సమ్మిరెడ్డి , మల్లారెడ్డి గార్ల తండ్రీ కడారి వెంకట్ రెడ్డి గారు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు అశోక్ అన్న , మండల అధ్యక్షులు బిల్లు దేవేందర్ ముదిరాజ్ సూచనల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి , వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి , వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మాజీ ఎంపిటీసీ బత్తిని రాజు గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , మండల సీనియర్ నాయకులు ముతినేని లక్ష్మయ్య , పులి నర్సయ్య గౌడ్ , సిద్ధబోయిన వెంకన్న , సిద్ధబోయిన నరసింగరావు , యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శనిగరపు చిరంజీవి , మండల సోషల్ మీడియా కో ఆర్డి నేటర్ గజ్జల రాజశేఖర్ , తదితర నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా పోషక మాసం కార్యక్రమం

**భూపాలపల్లి అక్టోబర్ 13 (డిడి 9 వార్త )**

రేగొండ, గాంధీనగర్, భూపాలపల్లి ప్రాంతాలలో పోషణ మాసంకార్యక్రమాన్ని సోమవారం ఘనంగా సోమవారంనిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీమతి సంధ్య, సుజాత, రజిత ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జి. మల్లేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదని ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలని అన్నారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైనవి. వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించి, పోషణలోపం లేని సమాజం నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి అన్నారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆపన్న హస్తం కోసం ఎదిరిచూపు

- **అనారోగ్యంతో బాధపడుతున్న నా భర్తను కాపాడాలి,**
- **దాతల సహాయం కోసం వేడుకోలు,**
- **కొయ్యల సమ్మయ్య భార్య పార్వతి,**

**కన్నాయిగూడెం/ఏటూర్ నాగారం: అక్టోబర్ 13( డిడి9 వార్త )**

ములుగు జిల్లా మండలం, గ్రామం కన్నాయిగూడెం,కు చెందిన కొయ్యల సమ్మయ్య, ఇటీవల గత వారం రోజుల నుండి జ్వరం రావడంతో స్థానిక ప్రభుత్వం హాస్పిటల్ లో చూపించుకోవడం అరిగింది పరిస్థితి సీరియస్ గా ఉందని బుధవారం ఉదయం ఏ టూ రు నా గా రం , పంపించారు అక్కడ నుండి వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కు పంపించారు, గురువారం ఉదయం పరీక్షలు చెయడం తో లివర్ ఇన్ఫెక్షన్, మూత్రం ఇన్ఫెక్షన్, కిగ్ని డామేజ్, అయ్యాయని వరంగల్ ఎంజిఎం వైద్యులు తెలిపారు, ఎమర్జెన్సీ వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ కు తీసుకు వెళ్లాలని వైద్యులు చెప్పడంతో ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఉన్నారు, కనీసం చేతి ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉన్నారు, నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యల సమ్మయ్య భార్య పార్వతి, మా నిరుపేద కుటుంబనికి దాతల సహాయం కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు మాయందు దయ తలసి ఆర్థిక సహాయం చేయగలరని కొరారు, కాంటాక్ట్ సెల్ నంబర్ కొయ్యల సమ్మయ్య, తమ్ముడు 8332837148, ఫోన్ పే, గూగుల్ పే, కొయ్యల మహేష్,





# తాలిపేరు.. పెరుగుతున్న వరద నీరు

- **తాలిపేరు ప్రాజెక్టులో పెరుగుతున్న వరద ఉధృతి**
- **జల కళ సంతరించుకున్న జలాశయం**

**చర్ల, పెద మిడిసిలేరు, అక్టోబర్ 13 (డిడి 9 వార్త)**

చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులో సోమవారం సాయంత్రం భారీగా వరద ఉధృతి పెరిగింది. ఎగువ రాష్ట్రమైన ఛత్తీస్ ఘడ్ తో పాటు ఆదివారం రాత్రి నుండి స్థానికంగా కురిసిన భారీ వర్షానికి జలాశయానికి పెద్ద ఎత్తున వరద వచ్చి చేరుకుంది. దీంతో జలాశయంలో 11 గేట్లను ఎత్తి ఉంచి 21076 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరి నది లోకి విడుదల చేస్తున్నారు. తాలిపేరుతో పాటు పగిడి వాగు, రోటెంత వాగు, చింతవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితిని ప్రాజెక్టు ఏఈ సుమన్ పర్యవేక్షిస్తున్నారు.

# వినియోగదారులకు, నాణ్యమైన విద్యుత్ సరఫరా

- **సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**భూపాలపల్లి అక్టోబర్ 13 (డిడి 9 వార్త )**

వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్ ను అందించడమే సంస్థ లక్ష్యమని సంస్థ ఎండి వరుణ్ రెడ్డి అన్నారు. నేడు ములుగు లోని లిఫ్ట్ ఇరిగేషన్ గంగారాం 220 / 11 కెవి సబ్ స్టేషన్ ను ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా సీఎండీ విద్యుత్ అధికారులతో 220 / 11 కెవి లిఫ్ట్ ఇరిగేషన్ సబ్ స్టేషన్ నుండి కన్నాయి గూడెం వరకు దాదాపు 9 కిలోమీటర్ల 33 కెవి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించే అవకాశాల పై కూలంకశంగా చర్చించారు. ప్రకృతి వైపరీత్యాలు , సాంకేతిక లోపంతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలు నిరోధించడానికి ఈ ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ఎంతగానో దోహద పడుతుందని వివరించారు . వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాడనికి కృషి చేస్తున్నామని అలాగే ఏజెన్సీ ప్రాంత వాసులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్ , డిప్యూటీ కలెక్టర్ ములుగు, ఎమ్మార్వో కన్నయ్య గూడెం సయ్యద్ సర్వర్, డి .ఈ కన్స్ట్రక్షన్ సదానందం , ఏ.డీఈ స్వామి రెడ్డి, ట్రాన్స్కో డిఈ రాజు , ఈ ఈ సివిల్ అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



# ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**భూపాలపల్లి అక్టోబర్ 13 డి డి 9 వార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులు నిత్యం పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది యొక్క బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని



వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో రూ లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

- **ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, అక్టోబర్ 13, ( డిడి9 వార్త )**

భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సోమవారం నాడు మండలంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఇండస్ట్రియల్ ఏరియా, అశోక్ నగర్ కొత్త కాలనీ, రాజపేట కాలనీ, శాంతినగర్ కాలనీ, ఎమ్మార్వో ఆఫీస్, మరియు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో మొత్తం రూ. లక్షల నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెంకట్రావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అందులో భాగంగానే ఈ సీసీ రోడ్ల నిర్మాణాలకు





శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం (రామాలయం) అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను కూడా సిద్ధం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి లక్షల రూపాయల నిధులను తీసుకువచ్చి, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆయా కాలనీల్లోని ప్రజలు, స్థానికులు ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇసుక లారీ బీభత్సం —— దున్నపోతు మృతి

- **అతివేగంతో దూసుకొచ్చిన లారీ మూగజీవి ప్రాణం తీసింది**
- **ఈరోజు మూగ జీవి బలి - రేపు ప్రజల ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది ?**
- **ప్రజల్లో భయం, ఆగ్రహం**

**వెంకటాపురం,నూగురు, అక్టోబర్ 13 (డీడీ9 వార్త)**

ములుగు జిల్లా వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి ఘోర ఘటన చోటుచేసుకుంది. ఉప్పేడు గొల్లగూడెం గ్రామ సమీపంలో ఇసుక లారీ వేగంగా దూసుకువస్తూ రహదారి పై వెళ్తున్న దున్నపోతును ఢీకొట్టడంతో మూగ జీవి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో చోటుచేసుకుందనీ స్థానికులు తెలిపారు. స్థానిక సాక్షుల ప్రకారం, అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ వచ్చిన లారీ గ్రామానికి సమీపంలో వేగం తగ్గించకపోవడంతో ప్రమాదం సంభవించిందనీ, లారీ రాకను గమనించిన గ్రామస్థులు ఆపాలని ప్రయత్నించినా, డ్రైవర్ లెక్క చేయలేదని తెలిపారు. దున్నపోతు విలువ దాదాపు రూ.30 వేల వరకు ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదం అనంతరం లారీ అక్కడినుండి పారిపోయిందని గ్రామస్థులు వెల్లడించారు.

ఇసుక లారీల నిర్లక్ష్య రవాణాపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ రాత్రివేళలలో అధిక వేగంతో వెళ్తున్న ఇసుక లారీలు ప్రజల్లో భయాందోళన సృష్టిస్తున్నాయని, రోడ్లపై తిరగడానికే భయపడుతున్నామని తెలిపారు.

ఈరోజు మూగ జీవి ప్రాణం తీసిన ఇసుక లారీలు, రేపు మనుషుల ప్రాణాలు తీస్తే బాధ్యత ఎవరిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు , పోలీస్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇసుక లారీల వేగాన్ని అదుపులోకి తేవాలని, ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






# నిలిచిన లారీలు గెలిచిన పార్టీలు

## మద్దతుగా నిలిచిన డిడి9 వార్త కథనాలు

- వారం రోజులు పాటు బుకింగ్ నిలిపివేసిన టీఎస్ఎండిసి
- శాశ్వతంగా నిలిపితే తప్ప ఆగని ఆగ్రహజ్వాలలు
- కంటితుడుపు చర్యగా అభివర్ణించిన అఖిల పక్షం
- "వారం రోజుల తర్వాత లారీలు స్టార్ట్ చేస్తే
- బ్రేక్ డౌనే అంటూ అల్టిమేటమ్ "
- వెంకటాపురం మీదుగా తరలించేందుకు సన్నాహాలు
- నిలిపివేసేందుకు సిద్ధమవుతున్న ఆ ప్రాంత వాసులు.



**భద్రాచలం అక్టోబర్ 13 డిడి9 వార్త :** ఇసుక లారీల రవాణా కారణంగా సర్వనాశనం అయిన ఏజెన్సీ రోడ్ల సమస్యపై ప్రజల ఆగ్రహం, అఖిలపక్ష పార్టీల ఉద్యమాలు ఉధృతమవుతున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ టి ఎస్ ఎం డి సి అక్టోబర్ 13, సోమవారం నాడు కీలక ప్రకటన చేసింది వారం రోజుల పాటు ఇసుక ఆన్ లైన్ బుకింగ్ ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం ప్రజలను మభ్యపెట్టడం కోసమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 28 న "నరకం చూపిస్తున్న రహదా రులు" అనే శీర్షికతో, ఆపై అక్టోబర్ 12 న "ఇసుకేస్తే రాలని ఇసుక లారీలు" అనే వరుస కథనాలను డిడి9 వార్త ప్రచురించి, ఇసుక లారీల ఓవర్ లోడ్ రవాణా వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి గట్టిగా తెలియజేయడం జరిగింది. ఈ కథనా ల ప్రభావం, మరియు అఖిలపక్ష పార్టీల నిరంతర ఆందోళనల ప్రభావం తోనే టీఎ స్ఎండిసి ఈ తాత్కాలిక నిర్ణయం తీసుకుం దని ప్రజలు ఆరోపిస్తున్నారు అయితే టీఎ స్ఎండిసి తీసుకున్న ఈ వారం రోజుల పాటు బుకింగ్ ను నిలిపివేసే నిర్ణయాన్ని ప్రజలు ,అఖిలపక్ష పార్టీలు 'కంటి తుడుపు చర్య'గా అభివర్ణించారు. ధ్వంసమైన రోడ్ల వలన విసిగిపోయిన ప్రజల నుండి , అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తారనే భయంతో టీఎస్ఎండిసి అధికారులు దిగొచ్చి ప్రజలను మభ్యపెట్టడానికి తాత్కాలికంగా ఈ నిర్ణయం ప్రకటించారని వారు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ముందుగా ఇసుక లారీల రవాణా వలన సర్వనాశనం అయిన ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేసిన తర్వాతనే ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని ప్రజలు, అఖిలపక్షం నేతలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.అఖిలపక్ష నాయకులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, "ప్రజల రవాణా చేసే ప్రధాన రహదారులపై, ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఆవగింజంత బాధ్యత కూడా లేదని" మండిపడ్డారు. ఇప్పటివరకు విచ్చలవిడి ఇసుక ర్యాంపుల నిర్వహణ, ఓవర్ లోడ్ రవాణా కారణంగా రోడ్లన్నీ సర్వనాశనం అయ్యి, ఏజెన్సీ అభివృద్ధిని 50 సంవత్సరాలు వెనుకకు నెట్టివేసిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు వారం రోజుల తర్వాత మళ్లీ యథావిధిగా ప్రధాన రహదారులపై ఇసుక లారీల బీభత్సం సృష్టిస్తాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకే, ప్రభుత్వం ఇకనైనా పటిష్టమైన చర్యలు తీసుకుని, ఇసుక ఆన్ లైన్ బుకింగ్ అనేది రోజులో పరిమిత సంఖ్యలో బుకింగ్ కు అనుమతించేలా నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల తర్వాత గతంలో మాదిరిగా యథావిధిగా ఇష్టం వచ్చినట్లు వందల లారీలు ఇసుక , మితిమీరిన వేగంతో రవాణా చేస్తే, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రహదారులు దిగ్బంధం చేస్తామని అఖిలపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఇప్పటికే ఇసుక లారీల అతివేగం కారణం గానే వందల మంది ప్రజల ప్రాణాలు కోల్పోయారని ప్రజలు ఆవేదన చెందారు. ప్రభుత్వం ఈ మరణాలకు, రోడ్ల విధ్వంసానికి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం కు తగిన గుణపాఠం ఓటు తో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.




